క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పల్నాడు ప్రీమియర్ లీగ్ క్రికెట్

గురజాల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో చల్లగుండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పల్నాడు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని కమిటీ నిర్వాహకుడు చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 30వ తేదీ లోపు పోటీల్లో పాల్గొనే జట్లు వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఆంధ్రా–తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ (టెన్నిస్ బాల్) నిర్వహించడం జరుగుతుందని మొదటి బహుమతి రూ. 50వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.20వేలు అందించడం జరుగుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరిస్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు : 9160334136, 9951068801, 9885560823 నంబర్లుకు సమాచారం ఇవ్వాలన్నారు.

బొల్లా మాధవికి పీహెచ్‌డి ప్రదానం



వెల్దుర్తి: మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన బొల్లా మాధవి నాగార్జున యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డి డాక్టరేట్ ప్రదానం చేసిన్నట్లు తెలిపారు. న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఎ విభాగంలో పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబిఎ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బొల్లా మాధవి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డి పట్టా అందుకున్నారు. మాధవి 'ఎ స్టడీ ఆన్ అగ్రికల్చర్ ఫైనాన్స్ బై కమర్షియల్ బ్రాంచి ఎకెఎస్ స్టడీ ఆఫ్ ఆంధ్రాబ్యాంక్ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ అనే అంశం పై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నూర్‌బాషా అబ్దుల్ పర్యవేక్షణలో పరిశోధన చేసిన్నట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

గురజాల : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు కో ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ రాజ్ చట్టం ద్వారా పలు సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. పరిపాలనలో కొన్ని అంశాల్లో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చిన రోజు ఈ రోజు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బుక్కిశెట్టి వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డీ సుబ్బారావు, పంచాయతీ సెక్రటరీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మిట్టగుడిపాడు(రెంటచింతల): మండలంలోని మిట్టగుడిపాడు గ్రామ శివార్లోనున్న కస్తూర్బా గాంధీ విద్యాలయం (కేజీబీవీ)లో 2023–2024 విద్యాసంవత్సరానికి 6వ,11వ తరగతుల్లో ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ ఐ.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. సమగ్ర శిక్షా, పల్నాడు, అడిషనల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ కే. శామ్యూల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారని ఈనెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మధ్యలో బడి మానేసిన బాలికలు(డ్రాపౌట్) , బడి బయట ఉన్న బాలికలు, పేద, అనాథ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆన్‌లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తులు మాత్రమే పరిగణలోకి తీసుకుని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎంపికై న విద్యార్థినులకు ఫోన్ ద్వారా మెసేజ్ పంపి సమాచారం అందిస్తామని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు, సందేహాలు ఉన్నా : 8074499649 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం



దాచేపల్లి : మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తానంగి ప్రవీణ్‌కుమార్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం సన్మానించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ను జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, ఎంపీపీ కటకం జయశ్రీ, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు శాలువా, పూలదండలతో సన్మానించి అభినందించారు. రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ప్రజా ప్రతినిధులు కోరారు.

గ్రామాభివృద్ధిలో కార్యదర్శుల సేవలు అమూల్యం



ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన కొత్తపల్లి గ్రామ కార్యదర్శి సుజాతను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ కోటేశ్వరరావు

మాచర్ల రూరల్: వెనుకబడిన పల్నాటి ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీలుగా ఎంపికై న కార్యదర్శులను ఆయన సన్మానించి మాట్లాడారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, వర్మికంపోస్టు యార్డుల రూపకల్పన, మౌలిక వసతుల కల్పనలో సర్పంచ్‌లకు చేదోడుగా నిలుస్తూ అభివృద్ధిలో ఉత్తమ ఫలితాలు సాధించిన కార్యదర్శుల సేవలు అమూల్యమన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మొదటి స్థానం సాధించగా సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి సుజాత, 2వ స్థానం సాధించిన సర్పంచ్ గాలయ్య, కార్యదర్శి ఎ వెంకట్రామయ్య, 3వ స్థానంలో నిలిచిన నాగులవరం సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి దస్తగిరిలకు ఎంపీపీ శ్రీను, ఎంపీడీఓ కోటేశ్వరరావు, జెడ్పీటీసీ మండ్లి పెద మల్లుస్వామిలు అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ వేముల నాగయ్య, ఎంపీటీసి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ గాదె శ్రీనివాసరావులున్నారు.

ఉత్తమ సేవకు అవార్డు ప్రదానం

వెల్దుర్తి: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నేషనల్ పంచాయతీ అవార్డ్స్‌కు ఎంపికైన వారికి ఎంపీపీ చింతా శివరామయ్య గౌరవ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు అవార్డులు, సర్టిఫికెట్స్ అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నేషనల్ పంచాయతీ అవార్డ్స్ భాగంగా 9 థీమ్స్‌లో ఒక్కొక్క థీమ్స్‌లో మూడు గ్రామ పంచాయతీల చొప్పున 27 అవార్డులు వచ్చాయన్నారు. కష్టపడి పనిచేసిన వారికి ఉత్తమ అవార్డులు రావడంతో వీరికి అభినందనలు తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్, ఈఓపిఆర్‌డి జవహర్‌లాల్ నెహ్రూ, పంచాయతీ రాజ్ ఎఈ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి పంచాయతీ వ్యవస్థే కీలకం

మాచవరం: గ్రామీణాభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థ ఎంతో కీలకమని సర్పంచ్ రాగిడి నరేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా నెరవేరిందన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు.



అవార్డులను అందజేస్తున్న ఎంపీపీ చింతా శివరామయ్య

ఉత్తమ పంచాయతీలకు అవార్డు ప్రదానం

పిడుగురాళ్లరూరల్: గ్రామ రాజ్యం ద్వారా రామ రాజ్యం ఏర్పాటు చేయలన్న గాంధీజీ కలలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎంపీపీ అల్లు సత్యవతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమాన్ని ఎంపీడీఓ కాశయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరైన ఎంపీపీ అల్లు సత్యవతి మాట్లాడుతూ దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధేనని, అందు వల్లనే గ్రామాభ్యుదయానికి గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి వాటికి విస్తృత అధికారాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధికి ఆ గ్రామ ప్రజలే పాటుపడడానికి వీలు కల్పించారని ఆమె అన్నారు. అనంతరం జిల్లాల్లో ఉత్తమ అవార్డు అందుకున్న పందిటివారిపాలెం సర్పంచ్ తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డిని, కోనంకి పంచాయతీ సెక్రటరీ గురవయ్యను సన్మానించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్‌ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సాతులూరిబాబు, అల్లు పిచ్చిరెడ్డి, ఏపీఎం బుచ్చిబాబు, పంచాయతీ సెక్రటరీలు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



పిచ్చిరెడ్డికి రూ. 10లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: మండలంలోని కండ్లకుంట గ్రామానికి చెందిన కోటపాటి పిచ్చిరెడ్డి లివర్ ట్రాన్స్‌ఫర్‌మెంట్ చేయించుకోవడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రూ. 10లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాచర్ల క్యాంపు కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. కండ్లకుంట గ్రామానికి చెందిన పిచ్చిరెడ్డి లివర్ ట్రాన్స్‌ఫర్‌మెంట్ చేయించుకున్నారు. అధిక మొత్తంలో ఖర్చు కావడంతో పీఆర్కే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా ప్రత్యేకంగా రూ. 10లక్షల రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయించారు. ఆపదలో ఉన్న పిచ్చిరెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 10 లక్షలు రావడంతో ఆపరేషన్ చేయించుకున్నాడని అన్నారు. కార్యక్రమంలో మూడు జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పిన్నెల్లి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పులుసు నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మోదుగుల వెంకటరెడ్డి, చింతా ఆదినారాయణ, అంకిరెడ్డి, గోపతి రాంబాబు పలువురు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

దుర్గి: గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో గ్రామాభివృద్ధికి పాటుపడాలని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం దుర్గి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయపాటి మాణిక్యరావు ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డారని వివరించారు. గ్రామీణ ప్రజానీకానికి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దాదాపుగా 500 పైగా సేవలను గ్రామ స్థాయిలోనే అందుతున్నాయని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెన్షన్ పొందడానికి రోజులు తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని నేడు మన ప్రభుత్వంలో నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేస్తున్న ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత సర్పంచ్‌గా పనిచేసిన చాట్ల శాంత రమేష్ గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారని అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, ఎంపీటీసి కటకం గోపాల్, పార్టీ నాయకులు ఉన్నం పెద్దబ్బాయి, యకటీల బుచ్చిబాబు, కటకం చన వెంకటయ్య, కపలవాయి శ్రీను, వెలిదండి జ్యోతి, చలవాది సత్యనారాయణ, గూడ రామకృష్ణ, రాయపాటి నాగేశ్వరరావు, కటకం రామారావు, జక్క రమేష్, కపలవాయి వెంకటప్పయ్య, జంగా కొండలు, తోటకూర వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, చెన్నుపాటి సీతారామయ్య, యకటీల శ్రీను, చింతా నరసింహారావు, జక్కా బాజీ బాబు అభిమానులు పాల్గొన్నారు.

కంచరగుంట సర్పంచ్ ప్రమాణ స్వీకారం

దుర్గి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కంచరగుంట సర్పంచ్ ప్రమాణ స్వీకార సభకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన సర్పంచ్‌గా బీర్నీడి మాణిక్యరావును గ్రామ పంచాయతీ సెక్రెటరీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసిన సీఎం జగన్ గ్రామీణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, బొంత కృష్ణ, సర్పంచ్‌లు తోటకూర నాగేశ్వరరావు, గంగారపు వెంకటరెడ్డి, చౌకాల బ్రహ్మయ్య, యాదవ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు, దేవరకొండ పున్నారావు, కల్లూరి రాజేష్, మాదాసు పెద్ద సాంబయ్య, బీర్నిడి చంద్రయ్య, కోట రాజు, కందుకూరి రత్నరాజు, సచివాలయ కన్వీనర్ మాదాసు శ్రీరామ్మూర్తి, పుట్టా మారుతి, బోజ్యానాయక్, బీర్నిడి దానయ్య, మాజీ ఎంపీటీసి జంగాల వెంకటేశ్వర్లు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సమష్టిగా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిద్దాం



సమష్టిగా సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తామని తెలుపుతున్న నాయకులతో ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి సమష్టిగా తీసుకెళ్ళాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం అన్నారు. మండలంలోని గొట్టిపాళ్ల గ్రామంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ఇంటివద్దకే తెచ్చి ఇస్తున్నారన్నారు. గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు సమష్టిగా ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకోవాలన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు రానివారుంటే వారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా వచ్చేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో మూడు జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, గ్రామ సర్పంచ్ కాయకోకుల రామాంజి, ఎంపీటీసి పోలకం వెంకట నారాయణ, ఇన్నయ్య, తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



బీమా కింద మట్టిఖర్చులకు బీమా నగదు అందజేస్తున్న వీరభద్రునిరామిరెడ్డి



ఆర్థిక సాయం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని 17వ వార్డులో అనారోగ్యంతో మృతిచెందిన ఆలేటి జక్రయ్య, కమ్మలపల్లి బుజ్జి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తరుపున నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డిలు రూ.15వేల చొప్పున రూ.30 వేలు సోమవారం అందించారు. దాచేపల్లిలోని 3వ వార్డుకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త షేక్ సుభానీ తల్లి రసూల్‌బీ మృతి చెందడంతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తరుపున రూ. 20వేల ఆర్థిక సాయాన్ని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, నగర పంచాయతీ మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వార్డు కన్వీనర్ మునగా కొండలు, నాయకులు కొలా శ్రీనివాసరెడ్డి, షేక్ డాడీ, కొల నరసింహారెడ్డి, భాషా తదితరులు అందించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, వార్డు ఇన్‌చార్జీ షేక్ సైదుజాను, నాయకులు పల్లపు హనుమంతరావు, ఐనాల శ్రీరాములు, బొల్లంపల్లి మరియదాసు, మందపాటి వెంకటరెడ్డి, కొగంటి మణికంఠసాయి, వేల్పుల మల్లిఖార్జునరావు, వర్రా వీరారెడ్డి తదిరతులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

పిడుగురాళ్లరూరల్: మండలంలోని కోనంకి గ్రామానికి చెందిన పుణ్యాల మంగమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించింది. ఆమె కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలను మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ మస్తాన్, యానిమేటర్ పుణ్యాల అర్చన, గ్రూప్ లీడర్ కాసులు, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

28 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

విజయపురిసౌత్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే 2023–24 విద్యా సంవత్సరానికి నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి గడువు పొడిగించినట్లు స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి రంగాచార్యులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రవేశపరీక్షకు దరఖాస్తులు ఈ నెల 24వ తేదీ వరకు ఉండగా 28వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు. 5వ తరగతి అలాగే 6,7,8 తరగతుల్లో ఖాళీలకు మే 20వ తేదీన ఆయా జిల్లా కేంద్రాల్లో ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి కూడా అదే రోజు మధ్యాహ్నం 2.30గంటలకు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు ఈ నెల 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

నేడు స్వామివారి కల్యాణం

మాచవరం: మండలంలోని పిన్నెల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీవీరభద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ప్రభను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మంగళవారం కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మా నమ్మకం నువ్వే జగనన్న

పిడుగురాళ్లరూరల్: రాష్ట్రాభివృద్ధికి నిరంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి అన్నారు. మండలంలోని జూలకల్లు, బ్రాహ్మణపల్లి, అయ్యప్పనగర్, తుమ్మలచెరువు, కోనంకి, పందిటివారిపాలెం, కామేపల్లి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా సచివాలయ ఇన్‌చార్జులు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అందించి సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌ను అంటించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లా పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి, పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



దొడ్లేరు(క్రోసూరు): దొడ్లేరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా సోమవారం మా మంచి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమంలో ఏఓ వేణుగోపాల్ పాల్గొని మాట్లాడారు. భూమిలో 30 రకాల విత్తనాలు వేసి 50 రోజులు తరువాత కలియదున్నడం ద్వారా నేలకు ప్రథమ, ద్వితీయ, సూక్ష్మపోషకాలు అందుబాటులోనికి వస్తాయని, నెలలో కార్బన్ శాతం పెరుగుగుందని తద్వారా వేసి ప్రధాన పంటకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించడం జరిగింది. ప్రతి రైతు తనకు ఉన్న మొత్తం భూమిలో నవధాన్యాలు సాగు చేయాలని చెప్పారు. ఖరీఫ్ యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా ప్రతి రైతు క్యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసి అధిక పెట్టుబడులు తగ్గించుకోవాలని, విచక్షణా రహితంగా పురుగు మందులు పిచికారి చేయడం వలన పర్యావరణం కలుషితం అవడం ,భూమి, నీరు కలుషితమవుతుందని తద్వారా పండిన పంటలు తిన్న ప్రతి ఒక్కరు అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కు అంజలి , డివిజన్ ఎం.టీ సైదయ్య, బీఏఏ, వీహెఏ, దివ్య, కమల, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ మహిళలు రైతులు పాల్గొనడం జరిగింది.

వైభవంగా గంగలమ్మ తిరునాళ్ల



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: వేల్పూరు గ్రామంలోని గంగలమ్మ తిరునాళ్ల సోమవారం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు దోడ్డా శ్రీనివాసరావు అమ్మవారి మూల విరాట్‌ను నూతన వస్త్రాలు పూల దండలతో అలంకరించారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారి సన్నిధిలో మహిళా భక్తులు పొంగళ్లు పొంగించి పసుపు, కుంకుమ నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తిరునాళ్లలో నాగులపాటి గాలిబాబు కుటుంబ సభ్యులు, యాదవ్ యూత్ సభ్యులు మజ్జిగ ప్యాకెట్లు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఆయన తనయుడు బొల్లా గిరిబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు రెండు విద్యుత్ ప్రభలు, పౌరాణిక నాటకం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఎస్సై గల్లా రవికృష్ణ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు స్వర్ణాల వెంకటరావు,తూమాటి కబ్బారావు, ముండ్రు రాఘవరావు, ముండ్రు సాంబశివరావు, లింగా శ్రీనివాసరావు, సాదినేని చిన వెంకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాసవి అమ్మవారి ఉత్సవాలకు ఏర్పాట్లు



నిమ్మకాయలతో ప్రత్యేక అలంకరణలో వాసవీ అమ్మవారు



వేడుక పత్రికలు విడుదల చేస్తున్న చీతిరాల వెంకటకోటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు

కారెంపూడి: ఈ నెల 30వ తేదీ ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవ వేడుకలు స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా నిర్వహించాలని ఆర్యవైశ్య సంఘ పెద్దలు నిర్ణయించారు. దేవస్థానం అధ్యక్షుడు చీతిరాల వెంకటకోటేశ్వరరావు అధ్యక్షతన ఆలయ కమిటీ పెద్దలు సోమవారం సమావేశమై వేడుకలు ఎలా నిర్వహించాలనే విషయమై చర్చించారు. అమ్మవారికి ఒక లక్షా నూట పదకొండు పుష్పాలతో పుష్పార్చన చేయాలని, అలాగే వివిధ రకాల పూజలు అభిషేకాలు నిర్వహించాలని సాయంత్రం అమ్మవారికి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. అన్న సంతర్పణ కార్యక్రమం కూడా నిర్వహించాలని తలపెట్టారు. కార్యక్రమం వివరాలు తెలుపుతూ రూపొందించిన అమ్మవారి జన్మదినోత్సవ ఆహ్వాన పత్రికలను ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు విడుదల చేశారు.

ప్రత్యేక అలంకారంలో వాసవీ అమ్మవారు

పిడుగురాళ్ల: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి జన్మదిన సందర్భంగా నవరాత్రుల గ్రామోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారిని నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఆర్యవైశ్య మహిళలచే సామూహికకుంకుమ పూజలు నిర్వహిచారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కారెంపూడిలో సత్యసాయిబాబా ఆరాధనోత్సవాలు



మందిరంలో పూజలందుకున్న సత్యసాయిబాబా

కారెంపూడి: భగవాన్ సాయిబాబా వారి 12వ ఆరాధనా మహోత్సవాలు స్థానిక శ్రీ షిర్డిసాయి, సత్యసాయి మందిరంలో సోమవారం జరిగాయి. ఉదయం నగర సంకీర్తనతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. విష్ణు సహస్ర నామ పారాయణం, లలిత సహస్ర నామ పారాయణం, సాయి చాలీసాలను భక్తులు పారాయణం చేశారు. మహిళా భక్తులు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు అన్నదానం, వస్తు దానాలు చేశారు. మందిర కమిటీ ప్రతినిధులు తుమ్మేపల్లి నాగేశ్వరరావు, కొల్లిపర వెంకటసుబ్బారావు, వెచ్చా వరలక్ష్మణరావు, గణితి అమరయ్య, ఎస్వీఆర్ కృష్ణ ఆరాధనోత్సవాల నిర్వహణలో పాల్గొన్నారు.

వైభవంగా షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవం

నాదెండ్ల: నాదెండ్లలోని షిర్డీసాయిబాబా ఆలయ పదో వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన పూజారి ఇర్లపాటి సాంబశివరావు ఉదయాన్నే స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు జరిపారు. గణపతి, నవగ్రహ, అష్టోత్తర నామ, గోత్రనామ పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90100 01840 (పిడుగురాళ్ళ)
97053 46588 (మాచర్ల)
Office mail : sakshigntadvt@gmail.com